విలేకరులు కావలెను
పవర్ జాతీయ తెలుగు దినపత్రికలో
పనిచేయుటకు విలేకరులు కావలెను.
ఆసక్తి కలవారు, అనుభవం
కలవారుసంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్‌లు, నియోజకవర్గాల వారీగా
ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాలవారీగా విలేకరులు కావలెను
సీనియర్లకు ప్రాధాన్యత, కొత్తవారికి అవకాశం ఉంటుంది
ఇంచార్జ్ : పొన్నం మహేష్‌గౌడ్
90004 88885

Dr.PRK
# పవర్
పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్ళు తప్ప

రామకృష్ణ హాస్పిటల్స్
పక్షవాతం, డిస్క్ సమస్యలు,
నడుమునొప్పి
మెడ నొప్పులకు
పూర్తి చికిత్స కలదు.
నిరుపేదలకు ఉచిత వైద్యం
రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్
విజయ టాకీస్ దగ్గర, హనుమాన్ టెంపుల్ లైన్, హనుమకొండ
సెల్: 9849485100

సంపుటి : 01 సంచిక : 311 | శనివారం 8 ఆగస్టు 2026 | పేజీలు : 4 | వెల : 4

# మెటాకు భారీ షాక్




న్యూఢిల్లీ, పవర్ న్యూస్

సోషల్ మీడియా దిగ్గజం మెటాకు అమెరికా కోర్టులో భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ ప్లాట్‌ఫామ్‌ల వల్ల యువత మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోందని నిర్ధారించిన న్యూ మెక్సికో కోర్టు, కంపెనీకి 567 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 5,400 కోట్లకు పైగా) జరిమానా విధిస్తూ సంచలన తీర్పు ఇచ్చింది. ఈ కేసు విచారణలో భాగంగా రెండో దశలో జడ్జి బ్రయాన్ బీడ్‌షీడ్ ఈ ఆదేశాలు జారీ చేశారు. తీర్పు ప్రకారం జరిమానా మొత్తంలో 420 మిలియన్ డాలర్లు సోషల్ మీడియా వల్ల ప్రభావితమైన యువతకు చికిత్సా సేవల కోసం కేటాయించాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. మిగిలిన నిధులను రాబోయే ఐదేళ్లలో అవగాహన, నివారణ కార్యక్రమాలు, స్క్రీనింగ్ సేవలు, ఇతర సంబంధిత ఖర్చుల కోసం వినియోగించాలని ..మిగతా 2లో

## అమెరికాలో జన్మహక్కు పౌరసత్వం కఠినతరం

### కీలక నిర్ణయం దిశగా ట్రంప్ ముందడుగు



న్యూఢిల్లీ, పవర్ న్యూస్

అమెరికాలో జన్మహక్కు పౌరసత్వం నిబంధనలను కఠినతరం చేసే దిశగా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో కీలక ముందడుగు వేశారు. ఈ అంశంపై సుప్రీంకోర్టు నుంచి ఎదురుదెబ్బ తగిలిన కొన్ని వారాలకే, ఆ నిబంధనలను పరిమితం చేసేలా రెండు కొత్త ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లపై గురువారం ఆయన సంతకం చేశారు. గతంలో జారీ చేసిన విస్తృత ఆదేశాలతో ..మిగతా 2లో

## వర్షాల కోసం10న... నాగార్జునసాగర్‌లో

# వరుణ యాగం



- సమృద్ధిగా వర్షాలు కురిసి నదులు, జలాశయాలు జలకళ సంతరించుకోవాలని సంకల్పం
- రాష్ట్ర శ్రేయస్సు దృష్ట్యా ప్రభుత్వ నిర్ణయం
- ఏర్పాట్లను పర్యవేక్షించిన యాదగిరిగుట్ట పాలకమండలి
- పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొననున్న సీఎం రేవంత్
- 108 మంది రుత్వికులు 11 హోమకుండాలలో ఈ యాగాన్ని నిర్వహించనున్నారు

హైదరాబాద్, పవర్ న్యూస్

రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి నదులు, జలాశయాలు జలకళ సంతరించు కోవాలని, పంటలు బాగా పండాలని ఆకాంక్షిస్తూ తెలంగాణ ప్రభుత్వం వరుణ యాగం నిర్వహించాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సారథ్యంలో ఆగస్టు 10వ తేదీన ఉమ్మడి నల్గొండ జిల్లా నాగార్జునసాగర్‌లోని విజయ విహార్ ప్రాంగణంలో ఈ యాగం వైభవంగా జరగనుంది. ఎల్ నినో ప్రభావం నుంచి విముక్తి కలిగి, కృష్ణా-గోదావరి నదులతో పాటు రైతాంగం సుభిక్షంగా ఉండాలనే ప్రత్యేక సంకల్పంతో ఈ మహా క్రతువును చేపడుతున్నారు. యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి చెందిన వేద పండితులు, అర్చకులతో పాటు మొత్తం 108 మంది రుత్వికులు 11 హోమకుండాలలో ఈ యాగాన్ని నిర్వహించనున్నారు. యాగ పూర్ణాహుతి కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యక్షంగా పాల్గొననున్నారు. రాష్ట్ర శ్రేయస్సును కాంక్షిస్తూ ఈ మహా వరుణ యాగాన్ని నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారని యాదగిరిగుట్ట దేవస్థానం పాలక మండలి చైర్మన్ తెలిపారు.



# పొత్తులు ఉండవు

### జీహెచ్‌ఎంసీలో బీజేపీ ఒంటరి పోరు

- రాష్ట్ర ప్రభుత్వ అవినీతిపై పోరాడాలని అధిష్టానం ఆదేశం
- బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్‌తో భేటీ
- అనంతరం మీడియాతో మాట్లాడిన తెలంగాణ బిజెపి చీఫ్ రామచందర్ రావు

న్యూఢిల్లీ, పవర్ న్యూస్

తెలంగాణలో ఎవరితోనూ పొత్తులు ఉండవని స్పష్టం చేసిన రామచందర్ రావు. రాష్ట్ర ప్రభుత్వ అవినీతిపై పోరాడాలని అధిష్ఠానం ఆదేశం మండల, బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయడంపై దృష్టి తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పాటు లక్ష్యమన్న నేతలు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగానే పోటీ చేస్తుందని ఆ పార్టీ తెలంగాణ విభాగం అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు స్పష్టం చేశారు. రానున్న ఎన్నికల్లో ఎటువంటి పొత్తులు లేకుండానే బరిలోకి దిగుతామని ఆయన ప్రకటించారు. ఢిల్లీలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్‌తో భేటీ అనంతరం రామచందర్ రావు మీడియాతో మాట్లాడారు. "తెలంగాణలో బీజేపీ ఎవరితోనూ పొత్తులు పెట్టుకోదు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తాం" అని ఆయన ఉద్ఘాటించారు. రాష్ట్ర పార్టీ నేతల మధ్య విభేదాలు లేవని, కేవలం అభిప్రాయ భేదాలు మాత్రమే ఉన్నాయని పేర్కొన్నారు. సరైన సమయం చూసి పలువురు కీలక నేతలు బీజేపీలో చేరేందుకు సిద్ధంగా ..మిగతా 2లో

## ఆర్బీఐ సృష్టికర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రాన్ని

# కరెన్సీ నోట్లపై ముద్రించాలి

### కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ

న్యూఢిల్లీ, పవర్ న్యూస్

భారతదేశ ఆర్థిక వ్యవస్థకు పునాది వేసిన మహనీయుడు, భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) రూపకల్పనకు మార్గదర్శకుడైన భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారి చిత్రాన్ని భారత కరెన్సీ నోట్లపై ముద్రించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ నాయకుడు, రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ అన్నారు.న్యూఢిల్లీలో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు మాట్లాడుతూ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారీ ఫోటో కరెన్సీ పై ముద్రించాలని, దేశ నిర్మాణంలో చేసిన సేవలు, ముఖ్యంగా సామాజిక, ఆర్థిక, రాజ్యాంగ రంగాల్లో ఆయన అందించిన విశిష్టమైన కృషిని కొనియాడారు. అంబేద్కర్ గారి ఆలోచనలు నేటి తరానికి కూడా స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు.అనంతరం ఎంపీ మల్లు రవి గారు, ప్రొఫెసర్ కాసిము గారు తదితరులు తమ అభిప్రాయాలను వెల్లడించారు.తదుపరి డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గొప్ప రాజ్యాంగ నిర్మాత మాత్రమే కాకుండా ప్రపంచ స్థాయి ఆర్థికవేత్త అని అన్నారు. 1929లో ఆయన చేసిన ఆర్థిక పరిశోధనలు, ప్రతిపాదించిన ఆర్థిక సిద్ధాంతాలు భారతదేశ ఆర్థిక వ్యవస్థకు ఎంతో కీలకమైన మార్గదర్శకత్వాన్ని అందించాయని తెలిపారు.ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక సంక్షోభాలు ఏర్పడిన సమయంలో భారతదేశానికి బలమైన ఆర్థిక వ్యవస్థ అవసరాన్ని అంబేద్కర్ గారు తన ఆలోచనలు, పరిశోధనల ద్వారా ముందుగానే గుర్తించారని, ఆయన ఆర్థిక ఆలోచనలు భారతదేశంలో కేంద్ర బ్యాంకింగ్ వ్యవస్థకు బలమైన పునాది ఏర్పడటానికి దోహదపడ్డాయని పేర్కొన్నారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారు దేశానికే కాకుండా ప్రపంచంలోని అనేక దేశాలకు ఆర్థిక ఆలోచనల్లో దిశానిర్దేశం చేసిన మహోన్నత ఆర్థికవేత్త అని డాక్టర్ రామకృష్ణ అన్నారు. అలాంటి మహనీయుడి సేవలకు గుర్తింపుగా భారత కరెన్సీ నోట్లపై డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారి చిత్రాన్ని ముద్రించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు.అంబేద్కర్ గారి ఆర్థిక ఆలోచనలు, పరిశోధనలు, దేశ ఆర్థిక వ్యవస్థ నిర్మాణంలో ఆయన చేసిన కృషిపై మరింత విస్తృతంగా అధ్యయనం చేసి యువతకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సతీష్ మాదిగ గారు తదితర పలువురు ప్రముఖులు, సామాజిక కార్యకర్తలు, నాయకులు మరియు ఇతరులు పాల్గొన్నారు.










# హైదరాబాద్‌లో భారీ బస్ టెర్మినల్

హైదరాబాద్, పవర్ న్యూస్

జగద్గిరిగుట్ట సమీపంలో బస్ డిపో నిర్మాణం కోసం టీజీఎస్ఆర్టీసీ గతంలో హెచ్ఎంటీకి చెందిన స్థలాన్ని 99 ఏళ్ల పాటు లీజుకు కోరినట్లు తెలిపారు. అయితే, కేవలం 20 ఏళ్లకు మాత్రమే లీజుకు ఇవ్వగలమని, అదీ ఐదేళ్లకో సారి సమీక్షిస్తామని హెచ్ఎంటీ అధికారులు చెప్పారన్నారు. దీనికి అదనంగా ఏటా రూ.6 కోట్ల లైసెన్స్ ఫీజు చెల్లించాలని షరతు విధించడంతో ఈ ప్రతిపాదనను టీజీఎస్ఆర్టీసీ తిరస్కరించిందని గద్కరీ వివరించారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారంలో హెచ్ఎంటీ భూములకు సమీపంలోనే 100 ఎకరాల స్థలాన్ని టీజీఎస్ఆర్టీసీకి కేటాయించిందని గద్కరీ స్పష్టం చేశారు. ప్రస్తుతం జగద్గిరిగుట్ట మీదుగా 28 జిల్లా బస్సులు, 47 సిటీ బస్సులు రోజూ 404 ట్రిప్పులు నడుపుతున్నాయని, కొత్త డిపోతో ఈ ప్రాంతంలో రవాణా వ్యవస్థ మరింత మెరుగుపడుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రతిపాదిత గాజులరామారం డిపోను అత్యంత ఆధునికంగా తీర్చిదిద్దనున్నారు. ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుంచి వచ్చే బస్సుల కోసం ప్రత్యేకంగా ఇంటర్ స్టేట్ బస్ టెర్మినల్, సిటీ బస్సుల కోసం మరో టెర్మినల్ ఏర్పాటు చేస్తారు. పర్యావరణ హితమైన రవాణాను ప్రోత్సహించేందుకు ఎలక్ట్రిక్ బస్సుల కోసం ప్రత్యేక ఛార్జింగ్ స్టేషన్‌ను కూడా నిర్మించనున్నారు. ఈ టెర్మినల్ అందుబాటులోకి వస్తే ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల నుంచి వచ్చే బస్సులు నగరం నడిబొడ్డుకు రాకుండా ఇక్కడి నుంచే తమ సర్వీసులను నడుపుతాయి. తద్వారా ఎంజీబీఎస్, జేబీఎస్ వంటి బస్టాండ్లపై ఒత్తిడి తగ్గి, నగరంలో ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించగలదని ప్రభుత్వం భావిస్తోంది.



# మెటాకు అమెరికా కోర్టు భారీ షాక్

మొదటి పేజీ తరువాయి...

ఆదేశించింది. ఈ కేసులో గత మార్చి నెలలో వెలువడిన తీర్పునకు ఇది కొనసాగింపు కావడం గమనార్హం. ఆ సమయంలో మెటా ఉద్దేశపూర్వకంగానే పిల్లల మానసిక ఆరోగ్యానికి హాని కలిగించిందని, లైంగిక దోపిడీకి సంబంధించిన సమాచారాన్ని దాచిపెట్టిందని నిర్ధారించిన జ్యూరీ, కంపెనీకి 375 మిలియన్ డాలర్ల సివిల్ పెనాల్టీ విధించింది. ఈ కేసు విచారణలో ప్రాసిక్యూటర్లు మెటా ప్లాట్‌ఫామ్‌లలో కీలక మార్పులు చేయాలని కోరారు. ముఖ్యంగా యువతను వ్యసనపరులుగా మార్చే ఫీచర్లను నియంత్రించాలని, వయసు నిర్ధారణ పద్ధతులను కఠినతరం చేయాలని, పిల్లల లైంగిక దోపిడీని అరికట్టేందుకు డిఫాల్ట్ ప్రైవసీ సెట్టింగులను మెరుగుపరచాలని వాదించారు. అయితే, ప్రాసిక్యూటర్ల అభ్యర్థనలను కోర్టు పాక్షికంగానే అంగీకరించింది. 13 ఏళ్లలోపు పిల్లలకు వయసు నిర్ధారణను తప్పనిసరి చేయాలన్న వాదనను తోసిపుచ్చింది. అమెరికాలోని 'చిల్డ్రన్స్ ఆన్‌లైన్ ప్రైవసీ ప్రొటెక్షన్ యాక్ట్' (సీఓపీపీఏ) ప్రకారం కేవలం వయసు నిర్ధారణ కోసం పిల్లల నుంచి వ్యక్తిగత సమాచారం సేకరించడం కుదరదని కోర్టు స్పష్టం చేసింది. అంతేగాక ఇతర సోషల్ మీడియా కంపెనీలకు లేని నిబంధనలను కేవలం మెటాపై మాత్రమే విధించడం సరికాదని, అది కంపెనీపై అనవసర భారం మోపుతుందని అభిప్రాయపడింది. ఈ తీర్పుపై మెటా ఇంకా స్పందించలేదు. ఇదిలా ఉంటే.. ఇటీవల మెటాకు చెందిన ఏఐ మోడల్ సైబర్ సెక్యూరిటీ పరీక్షల్లో భాగంగా బయటి సర్వీస్‌లోకి హ్యాక్ చేయడం, టెక్నాలజీపై నియంత్రణకు సంబంధించి కొత్త ఆందోళనలను రేకెత్తించింది.



# పొత్తులు ఉండవు

మొదటి పేజీ తరువాయి...

ఉన్నారని ఆయన వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వంలో పెరుగుతున్న అవినీతిపై పోరాడాలని, అధికారంలోకి వచ్చేందుకు పక్కా రోడ్‌మ్యాప్ సిద్ధం చేసుకోవాలని జాతీయ నాయకత్వం తమకు సూచించినట్లు రామచందర్ రావు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు, ఆరు గ్యారెంటీల అమలు తీరును ప్రజల్లోకి బలంగా తీసుకెళతామని చెప్పారు. అసెంబ్లీ సమావేశాల అనంతరం ఎంపీలు, ఎమ్మెల్యేలతో మరోసారి సమావేశం ఉంటుందని ఆయన తెలిపారు. అన్ని మండలాల్లో పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆయన వివరించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో తెలంగాణలో 'డబుల్ ఇంజిన్ సర్కార్'ను ఏర్పాటు చేయడమే తమ అంతిమ లక్ష్యమని పునరుద్ఘాటించారు. రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికలు రాష్ట్రంలో పార్టీ బలాన్ని నిరూపించుకోవడానికి ఒక కీలకమైన మైలురాయిగా నిలుస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు.



# బోఫోర్స్..సుఖాంతం

మొదటి పేజీ తరువాయి...

దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించేందుకు జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ కే వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం పూర్తిగా నిరాకరించింది.

**"ఇక ఏ విచారణా లేదు"**

విచారణ సందర్భంగా, ఈ కేసులో నిందితులుగా ఉన్న శ్రీచంద్ పీ హిందూజా, గోపీచంద్ పీ హిందూజాలు ఇప్పటికే మరణించినందున వారి పేర్లను పిటిషన్ నుంచి తొలగించడానికి మరింత సమయం కావాలని అగర్వాల్ కోర్టును కోరారు. అయితే, ఈ విషయంలో ఇకపై ఎలాంటి జాప్యానికి తావులేదని స్పష్టం చేసిన బెంచ్, ఆ విజ్ఞప్తిని తోసిపుచ్చింది. 2005లోనే దిల్లీ హైకోర్టు ఈ కేసును పూర్తిగా కొట్టేసిందని, ఆ తీర్పుపై గతంలో సీబీఐ వేసిన అప్పీల్‌ను కూడా అత్యున్నత న్యాయస్థానం తిరస్కరించిందని ధర్మాసనం గుర్తుచేసింది. అటువంటప్పుడు ఈ విచారణను ఇంకా ఎందుకు కొనసాగించాలని సుప్రీంకోర్టు ప్రశ్నించింది.

**రూ.250 కోట్ల ప్రజాధనం వృథా!**

2005 మే 31న దిల్లీ హైకోర్టు హిందూజా సోదరులపై ఉన్న అన్ని అభియోగాలను కొట్టివేస్తూ సంచలన తీర్పునిచ్చింది. అంతేకాకుండా, ఈ కేసు దర్యాప్తు కోసం సీబీఐ దాదాపు రూ. 250 కోట్ల ప్రజాధనాన్ని ఖర్చు చేయడాన్ని తీవ్రంగా తప్పుపట్టింది. ఆ తర్వాత, సుదీర్ఘంగా 4,522 రోజుల ఆలస్యం ముసుగులో సీబీఐ 2018 నవంబర్‌లో వేసిన అప్పీల్‌ను కూడా సుప్రీంకోర్టు పరిగణనలోకి తీసుకోకుండా కొట్టివేసింది.

**అసలేమిటీ బోఫోర్స్ వివాదం?**

భారత ప్రభుత్వం, స్వీడిష్ ఆయుధ సంస్థ ఏబీ బోఫోర్స్ మధ్య 1986 మార్చి 24న రూ. 1,437 కోట్ల విలువైన 400 హోవిట్జర్ ఫిరంగుల కొనుగోలు ఒప్పందం కుదిరింది. అయితే, ఈ కాంట్రాక్ట్ దక్కించుకోవడానికి భారత రాజకీయ నాయకులకు, రక్షణ అధికారులకు అక్రమంగా లంచాలు ఇచ్చారని 1987లో స్వీడిష్ రేడియో బహిర్గతం చేసింది. ఈ ఆరోపణలు దేశ రాజకీయాలను తీవ్రంగా షేక్ చేశాయి. ఏళ్ల తరబడి సాగిన ఈ చట్టపరమైన పోరాటం, తాజాగా సుప్రీంకోర్టు ఇచ్చిన తుది తీర్పుతో పూర్తిగా తుది ఘట్టానికి చేరుకుంది.

# యువ పారిశ్రామికవేత్తల వినూత్న ఆవిష్కరణ

న్యూఢిల్లీ, పవర్ న్యూస్

బూట్లు, బ్యాగులు, బెల్టులు, జాకెట్లు, వాహనాల సీట్లు ఇలా మనం రోజూ ఉపయోగించే ఎన్నో వస్తువుల తయారీలో జంతువుల తోలును విస్తృతంగా వినియోగిస్తుంటారు. అయితే దీనికోసం లక్షలాది జంతువులు బలవుతుండగా, పర్యావరణ కాలుష్యం కూడా పెరుగుతోంది. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే ప్రయత్నంలో ఒడిశాకు చెందిన ఓ స్టార్టప్ వినూత్న ఆవిష్కరణ చేసింది. శిలీంధ్రాల (ఫంగస్) లోని భాగమైన మైసీలియం, వ్యవసాయ వ్యర్థాలను ఉపయోగించి జంతు తోలుకు ప్రత్యామ్నాయంగా 'ఫంగీ లెదర్'ను అభివృద్ధి చేసింది. ఈ పర్యావరణహిత ఉత్పత్తి ఇప్పుడు రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రదర్శనలో ప్రశంసలు అందుకుంది. ఒడిశాకు చెందిన అర్బన్-హైఫ్ బయోసైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే స్టార్టప్‌ను యువ పారిశ్రామికవేత్తలు నిషరాజ్ మహాపాత్ర, వివేక సింగ్ అనే ఇద్దరు స్నేహితులు స్థాపించారు. పర్యావరణాన్ని కాపాడుతూ ఫ్యాషన్ రంగంలో మార్పు తీసుకురావాలన్న లక్ష్యంతో వీరు ఈ సాంకేతికతను అభివృద్ధి చేశారు. శిలీంధ్రాల్లోని ప్రధాన భాగమైన మైసీలియంను ప్రత్యేక పద్ధతిలో పెంచి, దానిని సాగే గుణం కలిగిన తోలుగా మార్చే ప్రక్రియను రూపొందించారు. దీనివల్ల జంతు తోలు, సింథటిక లెదర్‌కు ప్రత్యామ్నాయంగా ఉపయోగించగల నాణ్యమైన బయో మెటీరియల్‌ను తయారు చేస్తున్నారు. ఈ వినూత్న ఉత్పత్తికి ఇప్పటికే విశేష గుర్తింపు లభించింది. రాష్ట్రపతి భవన్‌లో నిర్వహించిన ప్రత్యేక ప్రదర్శనలో ఈ స్టార్టప్ తమ ఉత్పత్తులను ప్రదర్శించగా ప్రశంసలు అందుకుంది. పర్యావరణ పరిరక్షణ, ఆధునిక బయోటెక్నాలజీ కలయికతో రూపొందిన ఈ ఫంగీ లెదర్ భవిష్యత్తులో ఫ్యాషన్ పరిశ్రమకు కొత్త దిశ చూపుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం ఈ స్టార్టప్ తయారు చేస్తున్న ఫంగీ లెదర్‌తో బ్యాగులు, బూట్లు, పర్సులు, బెల్టులు, వాచ్ పట్టీలు, దుస్తులు వంటి ఉత్పత్తులను రూపొందిస్తున్నారు. భవిష్యత్తులో ఫర్నిచర్, ఇంటీరియర్ డిజైన్, ఆటోమొబైల్ పరిశ్రమ, లైఫ్‌స్టైల్ ఉత్పత్తుల తయారీలో కూడా దీనిని వినియోగించే అవకాశాలు ఉన్నాయని సంస్థ ప్రతినిధులు చెబుతున్నారు. అంతేకాదు, ఈ బయో మెటీరియల్‌ను ప్యాకేజింగ్, నిర్మాణ రంగం, ఇన్సులేషన్ మెటీరియల్స్, సింగిల్ యూజ్ ప్లాస్టికలేకు ప్రత్యామ్నాయంగా కూడా ఉపయోగించవచ్చని వారు పేర్కొంటున్నారు.

# విజయ్ విడాకుల కేసు ఉపసంహరణ

చెంగల్పట్టు, పవర్ న్యూస్

తమిళనాడు రాజకీయాల్లో, సినీ వర్గాల్లో అత్యంత ఆసక్తి రేకెత్తించిన ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్, ఆయన భార్య సంగీత మధ్య నడుస్తున్న విడాకుల కేసులో అనూహ్య మలుపు తిరిగింది. తన వివాహ బంధాన్ని రద్దు చేయాలని కోరుతూ గతంలో దాఖలు చేసిన పిటిషన్‌ను సంగీత వెనక్కి తీసుకున్నారు. శుక్రవారం నాడు జరిగిన విచారణలో భాగంగా ఈ పరిణామం చోటుచేసుకుంది. తమిళనాడులోని చెంగల్పట్టు జిల్లా కోర్టులో పెండింగ్‌లో ఉన్న విడాకుల కేసును సంగీత పసంహరించుకోవడంతో, న్యాయమూర్తి ఆ కేసును కొట్టివేశారు. సంగీత ఈ విచారణకు వ్యక్తిగతంగా హాజరుకాకుండా, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టు ముందు హాజరయ్యారు. పిటిషన్‌ను వెనక్కి తీసుకోవడానికి గల కారణాలను ఆమె న్యాయమూర్తికి వివరించినట్టు సమాచారం. ఈ పరిణామంతో ముఖ్యమంత్రి విజయ్ వైవాహిక జీవితంపై సాగుతున్న ఊహాగానాలకు ప్రస్తుతానికి తెరపడింది. వివాదం ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రారంభమైంది. సంగీత తన పిటిషన్‌లో విజయ్‌పై తీవ్రమైన ఆరోపణలు చేశారు. 2021లో విజయ్ ఒక మహిళా నటితో సంబంధం కలిగి ఉన్నట్టు తాను గుర్తించానని, దానిని ఆపమని కోరినప్పటికీ ఆయన పట్టించుకోలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు.



విజయ్ తనను సామాజిక, వృత్తిపరమైన కార్యక్రమాలకు దూరం పెట్టారని, అదే సమయంలో సదరు నటితో కలిసి బహిరంగంగా తిరుగుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. సామాజిక మాధ్యమాల్లో విజయ్, ఆ నటి కలిసున్న ఫొటోలు వైరల్ కావడంతో తనను, తన ఇద్దరు పిల్లలను తీవ్ర అవమానానికి గురి చేసిందని ఆమె గతంలో వాదించారు. విజయ్ తన స్వేచ్ఛను హరించడమే కాకుండా, ఆర్థికపరమైన పరిమితులు కూడా విధించారని ఆమె తన పిటిషన్‌లో ఆరోపించారు.

**విచారణ సాగిందిలా**

ఈ ఏడాది ఫిబ్రవరిలో పిటిషన్ దాఖలు చేసినప్పటి నుంచి ఈ కేసు పలుమార్లు వాయిదా పడుతూ వచ్చింది. గత నెలలో జరిగిన విచారణకు విజయ్ లేదా సంగీత ఇద్దరూ వ్యక్తిగతంగా హాజరుకాకపోవడంతో న్యాయమూర్తి ఆగస్టు 7కు కేసును వాయిదా వేశారు. అప్పటి వరకు ఇరు పక్షాల లాయర్లు మాత్రమే కోర్టుకు హాజరై, తమ క్లయింట్లు బిజీగా ఉండటం వల్ల రాలేకపోతున్నారని కోర్టుకు విన్నవించారు. విజయ్, సంగీతల వివాహం ఆగస్టు 25, 1999న చెన్నైలో సంప్రదాయ హిందూ పద్ధతిలో జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. విజయ్ సినిమాల నుంచి రాజకీయాల్లోకి ప్రవేశించి, ఈ ఏడాది మే నెలలో తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వేళ ఈ వైవాహిక వివాదం జాతీయ స్థాయిలో చర్చనీయాంశమైంది. సంగీత తన పిటిషన్‌లో మనోవర్తితోపాటు చెన్నైలోని నీలంగరైలో ఉన్న తమ నివాసంలోనే ఉండేందుకు అనుమతి కోరినప్పటికీ, ఇప్పుడు కేసును ఉపసంహరించుకోవడం ద్వారా వారు తిరిగి కలిసి ఉండే అవకాశం ఉందా అన్న చర్చ మొదలైంది. ముఖ్యమంత్రిగా విజయ్ రాజకీయ ప్రస్థానంలో ఈ నిర్ణయం ఆయన వ్యక్తిగత ప్రతిష్టను కొంత ఊరటనిచ్చే విషయమని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రస్తుతానికి చెంగల్పట్టు కోర్టు ఈ వివాదాన్ని అధికారికంగా ముగించింది. భవిష్యత్‌లో ఈ దంపతులు తిరిగి కలిసి జీవిస్తారా లేదా అన్నది వేచి చూడాల్సి ఉంది.

# హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ కొత్త క్లౌడ్ రీజియన్

హైదరాబాద్, పవర్ న్యూస్

ప్రముఖ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్, భారత్‌లో తన క్లౌడ్ సేవలను మరింత విస్తరించింది. హైదరాబాద్ కేంద్రంగా "ఇండియా సౌత్ సెంట్రల్" పేరుతో తన నూతన క్లౌడ్ రీజియన్‌ను ప్రారంభించింది. ఈ కొత్త కేంద్రం ఏర్పాటుతో దేశంలో మైక్రోసాఫ్ట్ క్లౌడ్ రీజియన్ల సంఖ్య నాలుగుకు చేరుకుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) , ఎంటర్‌ప్రైజ్ సేవలకు అవసరమైన మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు సంస్థ వెల్లడించింది. తెలంగాణలో ఏర్పాటైన ఈ నూతన రీజియన్ ద్వారా వినియోగదారులు తమ డేటాను స్థానికంగానే భద్రపరుచుకోవచ్చు. దీనివల్ల అత్యున్నత భద్రతతో పాటు వేగవంతమైన సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఇప్పటికే పూణె, చెన్నై, ముంబై నగరాల్లో మైక్రోసాఫ్ట్‌కు క్లౌడ్ రీజియన్లు ఉండగా, తాజా విస్తరణతో భారత్‌లో అతిపెద్ద హైపర్‌స్కేల్ క్లౌడ్ నెట్‌వర్క్ కలిగిన సంస్థగా మైక్రోసాఫ్ట్ నిలిచింది. సేవల్లో ఎలాంటి అంతరాయాలు కలగకుండా ఉండేందుకు వీలుగా ఈ కేంద్రంలో మూడు అవైలబిలిటీ జోన్‌లను ఏర్పాటు చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా, 2030 నాటికి నీటి వినియోగాన్ని గణనీయంగా తగ్గించే లక్ష్యంతో ఇందులో "జీరో-వాటర్ కూలింగ్" సాంకేతికతను వినియోగిస్తున్నారు. అదానీ గ్రూప్, బజాజ్ ఫిన్‌సర్వ్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, పీబీ పే వంటి ప్రముఖ భారతీయ సంస్థలు ఇప్పటికే ఈ హైదరాబాద్ రీజియన్ సేవలను వినియోగించుకుంటున్నాయి. భారత్‌లో డిజిటల్, ఏఐ మౌలిక సదుపాయాల కోసం మైక్రోసాఫ్ట్ ప్రకటించిన 20.5 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడులలో భాగంగా ఈ నూతన రీజియన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మైక్రోసాఫ్ట్ ఇండియా ప్రెసిడెంట్ పునీత్ చందోక్ మాట్లాడుతూ, ఏఐ సాంకేతికతతో విలువైన ఫలితాలను సాధించాలంటే, డేటాకు సమీపంలో నమ్మకమైన మౌలిక సదుపాయాలు ఉండటం అత్యంత కీలకమని పేర్కొన్నారు.

# అమెరికాలో జన్మహక్కు పౌరసత్వం కఠినతరం

మొదటి పేజీ తరువాయి...

పోలిస్తే ఇవి పరిమిత స్థాయిలో ఉన్నప్పటికీ, వీటిపై కూడా న్యాయపరమైన సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. మొదటి ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ప్రకారం, కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో అమెరికాలో జన్మించిన పిల్లలకు పౌరసత్వం దక్కకుండా నిబంధనలు విధించారు. ఇద్దరు తల్లిదండ్రులు అమెరికా పౌరులు కానప్పుడు, వారిలో ఒకరిని 'శత్రు దేశస్థుడు'గా, అంటే విదేశీ ఉగ్రవాద సంస్థల్లో సభ్యుడిగా గుర్తిస్తే, వారి పిల్లలకు పౌరసత్వం వర్తించదు. దీంతోపాటు దౌత్యపరమైన మినహాయింపులు ఉన్న విదేశీ ప్రభుత్వ ఉద్యోగులు, కేవలం పౌరసత్వం కోసమే చేసుకున్న వాణిజ్య ఒప్పందాలు (కొన్ని సరోగసీ కేసులు) , ఫెడరల్ చట్టం ద్వారా పౌరసత్వం కల్పించని యూఎస్ టెరిటరీలలో జన్మించిన వారికి కూడా ఈ నిబంధన వర్తిస్తుంది. ఇక, రెండో ఆదేశం పూర్తిగా 'బర్త్ టూరిజం'ను లక్ష్యంగా చేసుకుంది. కేవలం బిడ్డకు అమెరికా పౌరసత్వం ఇప్పించడం కోసమే దేశానికి వచ్చేవారిని అడ్డుకోవాలని ఈ ఉత్తర్వులో స్పష్టం చేశారు. ఇలాంటి వారికి వీసాలు నిరాకరించడం, అధికారిక అనుమతులు రద్దు చేయడం, దేశంలోకి ప్రవేశాన్ని నిరోధించడం వంటి కఠిన చర్యలు తీసుకోవాలని హోంల్యాండ్ సెక్యూరిటీ, విదేశాంగ శాఖలను ఆదేశించారు. కాగా, 14వ రాజ్యాంగ సవరణ కింద అమెరికాలో పుట్టిన దాదాపు ప్రతి ఒక్కరికీ పౌరసత్వం లభిస్తుందని జూన్ 30న 'ట్రంప్ వర్సెస్ బార్బరా' కేసులో సుప్రీంకోర్టు తీర్పు



ఇచ్చింది. ఈ తీర్పు జన్మహక్కు పౌరసత్వాన్ని ఒక 'జోక్'గా మార్చిందని ట్రంప్ విమర్శించారు. అందుకే తమ ప్రభుత్వం 'కొన్ని సర్దుబాట్లు' చేస్తోందని వ్యాఖ్యానించారు. చారిత్రకంగా దౌత్యవేత్తలు, ఆక్రమణ దళాలకు చెందిన వారికి మాత్రమే ఈ నిబంధన నుంచి మినహాయింపులు ఉండేవి. ఇప్పుడు ట్రంప్ జారీ చేసిన ఈ కొత్త ఆదేశాలు సుప్రీంకోర్టు తీర్పులో పేర్కొన్న మినహాయింపుల పరిధిలోనే ఉన్నప్పటికీ, వాటి సరిహద్దులను పరీక్షించేలా ఉన్నాయని, ఇవి కూడా న్యాయస్థానంలో సవాలుకు గురయ్యే అవకాశం ఉందని విశ్లేషకులు అంటున్నారు.

# పవర్ దినపత్రిక ద్వారా ప్రజలకు ప్రత్యేక అవగాహన

**- ఇకపై 'డయల్ 100' కాదు.. అన్ని అత్యవసర సేవలకూ ఏకైక నంబర్ '112'!**
**- ఆత్మకూర్ ప్రత్యేక వార్తా కథనం**




**(ఆత్మకూర్ - పవర్ దినపత్రిక):**
?అత్యవసర సమయాల్లో ఆపదలో ఉన్న ప్రజలను కాపాడేందుకు రాష్ట్ర పోలీసు శాఖ అత్యంత ప్రతిష్టాత్మకంగా సరికొత్త సాంకేతిక విప్లవాన్ని తీసుకువచ్చింది. రాష్ట్ర పోలీస్ డిజిపి సి.వి. ఆనంద్ గారి ఆదేశాల మేరకు, పరకాల నియోజకవర్గ పరిధిలోని ఆత్మకూరు మరియు చుట్టుపక్కల గ్రామ ప్రజల రక్షణ కోసం ఇకపై పాత అత్యవసర నంబర్ డయల్ 100 స్థానంలో, సరికొత్త ఏకైక నంబర్ '112'ను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తెచ్చినట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ మరియు ఈస్ట్ జోన్ డెప్యూటీ కమిషనర్ అంకిత్ కుమార్, ఐపీఎస్ అధికారికంగా వెల్లడించారు.

**ఒక్క కాల్‌తో అన్ని సేవలు -- మీ భద్రత, మా బాధ్యత:**
ఈ సరికొత్త '112' విధానం ద్వారా ప్రజలు వేర్వేరు అత్యవసర నంబర్లను గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం లేదని పవర్ దినపత్రిక ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తూ రిపోర్టర్ ఇర్సడ్ల వంశీకృష్ణ తన ప్రత్యేక కథనంలో వివరించారు. డిజిపి సి.వి. ఆనంద్ గారి మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రజలకు వేగవంతమైన సేవలు అందించేందుకు ఈ వ్యవస్థ పనిచేస్తోంది. ప్రమాదం లేదా ఆపద సమయాల్లో భయపడకుండా వెంటనే '112' నంబర్‌కు కాల్ చేస్తే, అత్యాధునిక కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా కింద పేర్కొన్న అన్ని సేవలు ఒకే చోట సమన్వయం చేయబడతాయి:
?పోలీసు సహాయం: దొంగతనాలు, శాంతిభద్రతల సమస్యలు, గొడవలు, రోడ్డు ప్రమాదాలు, మహిళల రక్షణ మరియు చట్టవ్యవస్థకు సంబంధించిన ఏ అత్యవసర పరిస్థితుల్లోనైనా తక్షణ పోలీస్ పెట్రోలింగ్ వాహనం ఘటనా స్థలానికి చేరుకుంటుంది.
**అగ్నిమాపక సేవలు:** ఇళ్లు, వ్యాపార సముదాయాల్లో అగ్నిప్రమాదాలు సంభవించినా, ప్రమాదకర గ్యాస్ లీకేజీలు లేదా ఇతర అగ్నిప్రమాద అత్యవసర పరిస్థితులు ఎదురైనా వెంటనే ఫైర్ ఇంజన్ (Fire & Rescue) వాహనాలు రంగంలోకి దిగుతాయి.
**వైద్య అత్యవసర సేవలు:** ఘోర రోడ్డు ప్రమాదాలు, అకస్మాత్తుగా వచ్చే గుండెపోటు, తీవ్ర అనారోగ్యం లేదా ప్రాణాపాయ స్థితిలో ఉండి తక్షణ వైద్య సహాయం అవసరమైన సందర్భాల్లో 108 అత్యవసర అంబులెన్స్ సేవలు వేగంగా బాధితుల వద్దకు చేరుకుంటాయి.

**పవర్ దినపత్రిక ప్రత్యేక విజ్ఞప్తి:**
పరకాల నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న గ్రామీణ ప్రాంతాల ప్రజలకు, ముఖ్యంగా ఆత్మకూరు పరిధిలోని సామాన్యులకు ఈ సరికొత్త '112' నంబర్ పై పూర్తి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర పోలీసు బాస్ ఆదేశాల నేపథ్యంలో స్పష్టమవుతోంది. కావున, ఈ ముఖ్యమైన సమాచారాన్ని మీ కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు మరియు గ్రామ ప్రజలందరికీ తెలియజేసి, అత్యవసర సమయంలో ప్రతి ఒక్కరికీ ఉపయోగపడేలా షేర్ చేయాలని పవర్ దినపత్రిక కోరుతోంది. ఆపద వస్తే అస్సలు భయపడకుండా, ధైర్యంగా వెంటనే 112 కి కాల్ చేసి తక్షణ రక్షణ పొందాల్సిందిగా కోరడమైనది.

**రిపోర్టర్:**
**ఇర్సడ్ల వంశీకృష్ణ, పవర్ దినపత్రిక.**

# ఆత్మకూరులో 'హర్ ఘర్ తిరంగా' సన్నాహక సమావేశం..

**- ఆగస్టు 12న భారీ తిరంగా ర్యాలీని విజయవంతం చేయాలి : బీజేపీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్‌చార్జి డా. పెసరు విజయచందర్ రెడ్డి పిలుపు**





**(ఆత్మకూరు-పవర్ దినపత్రిక):**
దేశభక్తి, జాతీయ సమైక్యతను ప్రతి ఇంటికీ చేర్చే లక్ష్యంతో భారతీయ జనతా పార్టీ ఆత్మకూరు మండల శాఖ ఆధ్వర్యంలో "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమం మరియు తిరంగా ర్యాలీ విజయవంతానికి సంబంధించిన సన్నాహక సమావేశం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. బీజేపీ ఆత్మకూరు మండల శాఖ అధ్యక్షులు ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి గారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్‌చార్జి డా. పెసరు విజయచందర్ రెడ్డి గారు హాజరై దిశా నిర్దేశం చేశారు.

**దేశభక్తిని నిలిపే జాతీయ ఉద్యమం -- 'హర్ ఘర్ తిరంగా':**
ఈ సందర్భంగా డా. పెసరు విజయచందర్ రెడ్డి గారు మాట్లాడుతూ.. దేశాన్ని ఏకం చేసే గొప్ప శక్తి మన త్రివర్ణ పతాకమేనని, జాతీయ జెండాపై గౌరవం ఉంచుకోవడం ప్రతి భారతీయుడి ప్రాథమిక బాధ్యత అని స్పష్టం చేశారు. భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ దేశానికే ప్రథమ ప్రాధాన్యతనిస్తుందని, ఈ క్రమంలో 'హర్ ఘర్ తిరంగా' అనేది కేవలం ఒక కార్యక్రమం కాదు -- దేశభక్తిని ప్రతి కుటుంబంలో సజీవంగా నిలిపే జాతీయ ఉద్యమం అని కొనియాడారు.

**ఆగస్టు 12న భారీ తిరంగా ర్యాలీ:**
రాబోయే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని, ఆగస్టు 10వ తేదీ నుండి ప్రతి కుటుంబం తమ ఇంటిపై జాతీయ జెండాను గౌరవప్రదంగా ఎగురవేసి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలకు నివాళులర్పించాలని పిలుపునిచ్చారు. అలాగే ఆగస్టు 12వ తేదీన ఆత్మకూరు మండల కేంద్రంలో నిర్వహించనున్న భారీ తిరంగా ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. ఈ ర్యాలీలో ప్రజలు, విద్యార్థులు, యువత, మహిళలు, మేధావులు, ఉద్యోగులు, రైతులు.. ఇలా అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని దేశభక్తిని చాటాలని ఆకాంక్షించారు. ప్రతి బీజేపీ కార్యకర్త తమ కుటుంబ సభ్యులతో కలిసి జాతీయ జెండాను ఎగురవేస్తూ, ప్రతి గ్రామంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**భారీగా పాల్గొన్న బీజేపీ శ్రేణులు:**
ఈ సన్నాహక కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్, ఏదులాపురం శ్రవణ్ కుమార్, మాజీ బీజేపీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, మాజీ జెడ్పీటీసీ టింగిలికారి సత్యనారాయణ, సముద్రాల రవి, బొల్లపల్లి రాజు గౌడ్ పాల్గొన్నారు. అలాగే మండల ప్రధాన కార్యదర్శులు బయ్య పైడి, రవ్వ శివప్రసాద్, బీజేవైఎం మండల అధ్యక్షులు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి, కోశాధికారి జక్కుల మహేందర్, బూత్ అధ్యక్షులు పిట్టల స్వామి, వెల్తే అయోధ్య, మాచర్ల స్వామి, భయ్యా మాలగం, పాయిరాల రాజేందర్, బూర దశరథం, బలభద్ర కైలాసపతి, సోషల్ మీడియా కన్వీనర్ బలభద్ర దినేష్, సాయిరాం, బొల్లికొండ వెంకటేశ్వర్లు మరియు భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు

# మహిళా సాధికారతే లక్ష్యం

**వర్ధన్నపేటలో ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

**వర్ధన్నపేట - పవర్ దినపత్రిక:**
గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల మహిళల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు, వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు స్పష్టం చేశారు. వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని వివిధ డివిజన్లలో అర్హులైన పేద మహిళలకు, స్వయం సహాయక సంఘాల (SHG) సభ్యులకు ఆయన స్వయంగా ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మార్చాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. అందులో భాగంగానే మహిళలకు మరింత ప్రాధాన్యత ఇస్తూ, కొత్త రేషన్ కార్డులు మరియు ఇందిరమ్మ ఇళ్లను కూడా మహిళల పేరుతోనే మంజూరు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. సంక్షేమ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు కిరణ్, సునీల్, తిరు పతి, అశోక్ కుమార్, వంగపహడ్ సహకార సంఘం చైర్మన్ మెరుగు రాజేష్ గౌడ్, డివిజన్, మండల స్థాయి ప్రజాప్రతినిధులు మరియు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.



# బోడగుట్టలో అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి







**(హనుమకొండ - పవర్ దినపత్రిక):**
వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని కాజీపేట 47వ డివిజన్ బోడగుట్ట ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నామని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. పూర్తి గ్రామీణ వాతావరణం కలిగిన బోడగుట్టకు పట్టణ స్థాయి మౌలిక సదుపాయాలు కల్పించడం తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధికి కొత్త ఒరవడి ప్రారంభమైందని ఎమ్మెల్యే అన్నారు. నియోజకవర్గ సమగ్ర అభివృద్ధిని ప్రథమ ప్రాధాన్యంగా తీసుకుని ప్రతి డివిజన్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందును సాగుతోందని తెలిపారు.అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం రోజున 47వ డివిజన్ బోడగుట్టలో అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రహదారులు, డ్రైనేజీలు, తాగునీటి సౌకర్యం, విద్యుత్ వంటి మౌలిక వసతులను మరింత మెరుగుపరిచి బోడగుట్టను ఆదర్శవంతమైన ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.స్థానిక ప్రజలతో ఎమ్మెల్యే నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ప్రస్తావించిన సమస్యలపై వెంటనే స్పందించిన ఆయన, సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన అంచనాలను వెంటనే సిద్ధం చేయాలని ఆదేశించారు. వర్షాకాలన్ని దృష్టిలో ఉంచుకుని సాధ్యమైనంత వరకు పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కాలంలో చేపట్టే రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలతో చేపడితే ఎక్కువ కాలం మన్నికగా ఉంటాయని అధికారులకు సూచించారు.ప్రతి రూపాయి ప్రజల అభివృద్ధికి ఖర్చు అవుతుందని, నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో అభివృద్ధి పనులు నిరంతరాయంగా కొనసాగుతాయని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజల సహకారంతో వరంగల్ పశ్చిమను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకి తీసుకెళ్తామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, ప్రజలు మరియు అధికారులు పాల్గొన్నారు.

# కార్యకర్తలే కాంగ్రెస్ గుండెకాయ..

**క్షేత్రస్థాయి శ్రేణుల త్యాగాలకు దక్కిన చారిత్రాత్మక గుర్తింపు: హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇనాగాల వెంకట్రాంరెడ్డి**



**(హనుమకొండ - పవర్ దినపత్రిక):**
?కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి అసలైన గుండెకాయ అని, క్షేత్రస్థాయి శ్రేణుల త్యాగాలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో సముచితమైన చారిత్రాత్మక గుర్తింపు దక్కిందని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పరకాల కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఇనాగాల వెంకట్రాంరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు పార్టీ శ్రేణుల అంకితభావం, ప్రభుత్వ నిర్ణయాలపై హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేశారు.
ఈ సందర్భంగా నామినేటెడ్ పదవుల్లో సీనియర్లకు 60% కోటా కేటాయించడం చారిత్రాత్మకమని కొనియాడారు. అలాగే ూజా డైరెక్టర్లు, చైర్మన్లు, మార్కెట్ కమిటీ పదవుల్లో మొదటి ప్రాధాన్యత కల్పించడం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మరియు మహిళలకు తగిన సామాజిక సమతుల్యత పాటించడం శుభపరిణామమని తెలిపారు. జెండా మోసిన క్షేత్రస్థాయి శ్రేణుల త్యాగాలకు ఇది నిజమైన గుర్తింపు అని పేర్కొన్నారు.ఈ చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నందుకు గాను మీనాక్షి నటరాజన్ గారికి, సీఎం రేవంత్ రెడ్డి గారికి, అలాగే టీపీసీసీ అధ్యక్షులు బొ? మహేష్ కుమార్ గౌడ్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# Dr. B.R. Ambedkar's Portrait Should Be Printed on Indian Currency Notes

**Dr. Perumandla Ramakrishna Demands the Central Government**





**New Delhi, August 7:** Congress party leader and Chairman of Ramakrishna Charitable Trust, Dr. Perumandla Ramakrishna, demanded that the portrait of Bharat Ratna Dr. B.R. Ambedkar, a great architect of India's economic and constitutional framework and an important intellectual influence behind the development of India's central banking system, be printed on Indian currency notes as a mark of recognition for his immense contribution to the nation.A meeting was held in New Delhi in which State Minister Adluri Lakshman Kumar participated as the Chief Guest. MP Mallu Ravi and Professor Kasim also participated as distinguished guests. Addressing the gathering first, Minister Adluri Lakshman Kumar highlighted Dr. B.R. Ambedkar's immense contribution to nation-building, particularly in the fields of social justice, economics and constitutional development. He said that Dr. Ambedkar's progressive ideas and vision continue to inspire the country and that his ideals should be carried forward by the present generation.Following the Minister's address, MP Mallu Ravi and Professor Kasim shared their views on the relevance of Dr. Ambedkar's contributions and his lasting legacy.Speaking thereafter, Dr. Perumandla Ramakrishna said that Dr. B.R. Ambedkar was not only the chief architect of the Indian Constitution but also a distinguished economist whose research and economic thought made a significant contribution to India's economic development.Dr. Ramakrishna stated that Dr. Ambedkar's economic research and writings, including his work during the 1920s, provided important insights into monetary policy, currency management and the need for a sound financial system in India. His economic vision contributed significantly to the intellectual foundations that preceded the establishment of the Reserve Bank of India.He said that Dr. B.R. Ambedkar was a visionary economist whose ideas have relevance not only for India but also for the wider world. In recognition of his exceptional contribution to the country's economic and social development, the Central Government should consider printing Dr. B.R. Ambedkar's portrait on Indian currency notes, he demanded.Dr. Ramakrishna further emphasized the need to undertake wider academic research on Dr. Ambedkar's economic ideas and contributions and to educate the younger generation about his role in shaping India's economic and institutional foundations.Satish Madiga and several other prominent leaders, social activists and representatives also participated in the programme.



# పిల్లల్లో క్షయానికి ముందస్తు చెక్..!

**- ప్రారంభ దశలోనే గుర్తింపే లక్ష్యం**
**- వైద్యాధికారులకు జిల్లా స్థాయి ప్రత్యేక శిక్షణ**
**- సీజనల్ వ్యాధుల నివారణ చర్యలపై కూడా సమీక్ష**
**- డీఎంహెచ్ఓ డా. బి. రాజారెడ్డి ఆదేశాలు**

**వరంగల్, ఆగస్టు 7 (పవర్):** జిల్లాలో పిల్లల్లో క్షయవ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి సకాలంలో చికిత్స అందించేందుకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాచరణను మరింత వేగవంతం చేసింది. ఈ నేపథ్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో "పిల్లల క్షయవ్యాధి సమగ్ర నిర్వహణ, సాంకేతికత ఆధారిత క్రియాశీల క్షయవ్యాధి కేసుల గుర్తింపు" అంశంపై జిల్లా స్థాయి పునశ్చరణ శిక్షణ కార్యక్రమం, సమీక్ష సమావేశం నిర్వహించారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. బి. రాజారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పల్లె దవాఖానలు, ఆర్‌బీఎస్‌కే వైద్యాధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డా. రాజారెడ్డి మాట్లాడుతూ పిల్లల్లో క్షయవ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించడం అత్యంత కీలకమన్నారు. అనుమానిత పిల్లలకు అవసరమైన పరీక్షలు నిర్వహించి, నిర్ధారణ అయిన ప్రతి కేసును నిక్షయ్ పోర్టల్‌లో నమోదు చేసి వెంటనే చికిత్స ప్రారంభించాలని సూచించారు. సాంకేతికత ఆధారిత యాక్టివ్ కేస్ ఫైండింగ్ ద్వారా అధిక ప్రమాదంలో ఉన్న పిల్లలను గుర్తించి, వారి కుటుంబ సభ్యులను కూడా పరీక్షలకు పంపించాలని ఆదేశించారు. జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేసి క్షయ రహిత భారతదేశం లక్ష్య సాధనకు ప్రతి వైద్యాధికారి కృషి చేయాలని పిలుపునిచ్చారు.శిక్షణ కార్యక్రమంలో పిల్లల్లో క్షయవ్యాధి లక్షణాలు, నిర్ధారణ విధానాలు, చికిత్స మార్గదర్శకాలు, కాంటాక్ట్ ట్రేసింగ్, టిబి ప్రివెంటివ్ థెరపీ, నిక్షయ్ పోర్టల్ వినియోగం, సాంకేతికత ఆధారిత యాక్టివ్ కేస్ ఫైండింగ్ వంటి అంశాలపై నిపుణులు సవివరంగా అవగాహన కల్పించారు.అనంతరం నిర్వహించిన సమీక్ష సమావేశంలో సీజనల్ వ్యాధుల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని డీఎంహెచ్ఓ ఆదేశించారు. గ్రామాలు, పట్టణాల్లో జ్వర సర్వేలు చేపట్టడంతో పాటు అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టళ్లలో వైద్య శిబిరాలు నిర్వహించాలని సూచించారు. వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డా. రాజమౌళి, డా. సాజిదా, డా. ఇక్తిదార్ అహ్మద్, డా. రవీందర్, వర్ధన్నపేట డిప్యూటీ సివిల్ సర్జన్ స్పెషలిస్ట్ డా. శైలజ, డబ్ల్యూహెచ్ఓ కన్సల్టెంట్ డా. ఎస్తేర్ బ్లెస్సీ, టీబీ అలర్ట్ ఇండియా సాంకేతిక మేనేజర్ హెప్సీబా, జిల్లా కోఆర్డినేటర్ గుండె సురేందర్, డాటా మేనేజర్ మణి, జిల్లా క్షయ విభాగం సిబ్బంది, ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు.








# జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత కార్మికులకు అండగా నిలుద్దాం

## వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి







**(హనుమకొండ - పవర్ దినపత్రిక):**
జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లా చేనేత మరియు జౌళి శాఖ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించిన వేడుకల్లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ, దేశంలోని ప్రతి చేనేత కార్మికుడికి జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.చేనేత అనేది కేవలం ఒక వృత్తి మాత్రమే కాదని, భారతీయ సంస్కృతి, సాంప్రదాయం, కళాత్మక నైపుణ్యానికి ప్రతీక అని ఎమ్మెల్యే అన్నారు. తెలంగాణలో చేనేత రంగానికి విశిష్టమైన చరిత్ర ఉందని, ముఖ్యంగా వరంగల్ ప్రాంతం దేశవ్యాప్తంగా చేనేత కళకు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చిందని పేర్కొన్నారు. తరతరాలుగా ఈ వృత్తిని కొనసాగిస్తూ దేశానికి పేరు ప్రతిష్టలు తీసుకువస్తున్న చేనేత కుటుంబాల సేవలు అమూల్యమైనవని కొనియాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోందని, వారి జీవనోపాధి మెరుగుపడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే తెలిపారు. చేనేత ఉత్పత్తులకు మార్కెట్ విస్తరణ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, వినూత్న డిజైన్లు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. అలాగే ముడి సరుకు, రుణ సౌకర్యాలు, బీమా, సంక్షేమ పథకాలు మరింత సమర్థవంతంగా అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు.ప్రస్తుతం యువత కూడా చేనేత రంగం వైపు ఆకర్షితులయ్యేలా ఈ-కామర్స్, డిజిటల్ మార్కెటింగ్, ఆధునిక డిజైన్లను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి చేనేత కార్మికులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ప్రతి కుటుంబం సంవత్సరానికి కనీసం ఒక చేనేత వస్త్రాన్ని కొనుగోలు చేస్తే వేలాది చేనేత కుటుంబాలకు ఉపాధి, ఆర్థిక భరోసా లభిస్తుందని పేర్కొన్నారు.

# ఉద్యమ జ్వాల నుంచి శాసనమండలి వరకు...

- తెలంగాణ విద్యార్థి ఉద్యమ స్వరానికి ఎమ్మెల్సీ గుర్తింపు దక్కాల్సిన సమయం ఆసన్నమైందా?
- ఉస్మానియా ఉద్యమ స్ఫూర్తి... విద్యార్థి ఉద్యమాల సమన్వయం...
- సబ్బండ వర్గాల ఐక్యత... ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం...
- ఈ ప్రస్థానానికి శాసనమండలిలో చోటు కల్పించాలని ఉద్యమ వర్గాల అభిప్రాయం



తెలంగాణ రాష్ట్రం అనేది కేవలం ఒక రాజకీయ నిర్ణయం కాదు. దశాబ్దాల పోరాటం, వేలాది మంది విద్యార్థుల త్యాగం, ఉద్యోగుల సమ్మెలు, రైతుల నిరసనలు, ప్రజాసంఘాల చైతన్యం, మేధావుల ఆలోచన, సబ్బండ వర్గాల సమిష్టి సంకల్పం కలిసి నిర్మించిన ప్రజా చరిత్ర. తెలంగాణ ఉద్యమాన్ని కేవలం ఒక పార్టీకి, ఒక నాయకుడికి, ఒక సంస్థకు పరిమితం చేయలేం. ఈ ఉద్యమానికి రాజకీయంగా నాయకత్వం అందించిన కల్వకుంట్ల చంద్రశేఖర రావు చరిత్రలో శాశ్వత స్థానం సంపాదించుకున్నారు. అదే సమయంలో ఆ పిలుపును విద్యార్థుల్లోకి, గ్రామాల్లోకి, ప్రజల్లోకి తీసుకెళ్లి ఉద్యమాన్ని ప్రజల ఉద్యమంగా మార్చిన వేలాది మంది ఉద్యమకారులు కూడా తెలంగాణ చరిత్రలో అంతే ముఖ్యమైన స్థానాన్ని కలిగి ఉన్నారు.

అలాంటి ఉద్యమకారుల్లో డాక్టర్ పిడమర్తి రవి పేరు కూడా ఉద్యమ వర్గాల్లో తరచుగా ప్రస్తావనకు వస్తోంది. ఉద్యమంలో కలిసి పనిచేసిన పలువురు నాయకులు, మద్దతుదారుల అభిప్రాయం ప్రకారం, విద్యార్థి ఉద్యమాలను ప్రజా ఉద్యమాలతో అనుసంధానిస్తూ, వివిధ వర్గాల మధ్య సమన్వయం సాధించడంలో ఆయన చురుకైన పాత్ర పోషించారని పేర్కొంటున్నారు. అందుకే ప్రస్తుతం ఎమ్మెల్సీ నియామకాల నేపథ్యంలో ఆయన పేరును పరిశీలించాలని ఉద్యమ వర్గాలు కోరుతున్నాయి.

**ఉస్మానియా... తెలంగాణ ఉద్యమానికి ఆలోచనా కేంద్రం**

మలిదశ తెలంగాణ ఉద్యమాన్ని గుర్తు చేసుకున్న ప్రతిసారి ముందుగా గుర్తుకు వచ్చేది ఉస్మానియా విశ్వవిద్యాలయం. తెలంగాణ ఆవశ్యకతపై విద్యార్థుల్లో చైతన్యం నింపిన ఉద్యమ క్షేత్రం అదే. అక్కడ మొదలైన ఉద్యమ నినాదాలు రాష్ట్రవ్యాప్తంగా మార్మోగాయి. విశ్వవిద్యాలయ ప్రాంగణాల్లో మొదలైన ఉద్యమం చివరకు ప్రతి గ్రామానికి చేరింది.ఆ సమయంలో విద్యార్థి సంఘాలు, ఉద్యోగ సంఘాలు, ప్రజాసంఘాలు, న్యాయవాదులు, రచయితలు, కళాకారులు, మేధావులు ఒకే లక్ష్యంతో తెలంగాణ కోసం ముందుకు వచ్చారు. ఈ సమన్వయ ప్రక్రియలో పనిచేసిన నాయకుల్లో డాక్టర్ పిడమర్తి రవి కూడా ఒకరని ఉద్యమంలో పాల్గొన్న పలువురు పేర్కొంటున్నారు.

**విద్యార్థి ఉద్యమం నుంచి ప్రజా ఉద్యమం వరకు**

తెలంగాణ ఉద్యమం విజయానికి కేవలం రాజకీయ సభలు కారణం కాలేదు. ప్రతి రోజూ జరిగిన చర్చలు, సమావేశాలు, సమన్వయ కార్యక్రమాలు, విద్యార్థి చైతన్యం, ప్రజాసంఘాల భాగస్వామ్యం ఉద్యమాన్ని బలోపేతం చేశాయి. ఉద్యమ వర్గాల అభిప్రాయం ప్రకారం, డాక్టర్ పిడమర్తి రవి విద్యార్థి ఉద్యమాలను ప్రజాసంఘాలతో అనుసంధానిస్తూ ఉద్యమానికి విస్తృత సామాజిక బలం తీసుకురావడానికి కృషి చేశారు. ఉస్మానియా, కాకతీయతో పాటు రాష్ట్రంలోని పలు విశ్వవిద్యాలయాల విద్యార్థి వర్గాలతో అనుబంధం కొనసాగిస్తూ తెలంగాణ ఉద్యమాన్ని గ్రామీణ ప్రాంతాల వరకు తీసుకెళ్లేందుకు కృషి చేశారని వారు పేర్కొంటున్నారు.

**సబ్బండ వర్గాల సమీకరణ... ఉద్యమానికి బలం**

తెలంగాణ ఉద్యమం ఒక సామాజిక ఉద్యమం కూడా. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, గిరిజనులు, మహిళలు, రైతులు, కార్మికులు---ప్రతి వర్గం ఉద్యమంలో భాగస్వామ్యమైంది.మద్దతుదారుల వాదన ప్రకారం, ఈ వర్గాల మధ్య సమన్వయం సాధించేందుకు డాక్టర్ పిడమర్తి రవి నిరంతరం కృషి చేశారని చెబుతున్నారు. ఉద్యమాన్ని కేవలం విద్యార్థులకే పరిమితం కాకుండా ప్రజా ఉద్యమంగా తీర్చిదిద్దే ప్రయత్నాల్లో ఆయన పాల్గొన్నారని పేర్కొంటున్నారు.

**సకల జనుల సమ్మె... ఉద్యమ శిఖరం**

2011లో జరిగిన సకల జనుల సమ్మె తెలంగాణ ఉద్యమానికి చరిత్రాత్మక మలుపు. ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ఆర్టీసీ కార్మికులు, విద్యార్థులు, రైతులు, మహిళలు---అందరూ ఒకే లక్ష్యంతో ఉద్యమంలో భాగమయ్యారు.ఈ ఉద్యమ విజయానికి రాజకీయ నాయకత్వంతో పాటు సమన్వయ నాయకత్వం కూడా కీలకమైందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఉద్యమాన్ని ప్రతి వర్గానికి చేరవేసిన అనేక మంది సమన్వయకర్తల సేవలను కూడా చరిత్రలో నమోదు చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**ఉద్యమం ముగిసినా... ప్రజా పోరాటం ఆగలేదు**

రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా డాక్టర్ పిడమర్తి రవి ప్రజా సమస్యలపై స్పందిస్తూ సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా కొనసాగుతున్నారని ఆయన మద్దతుదారులు చెబుతున్నారు. సామాజిక న్యాయం, వెనుకబడిన వర్గాల హక్కులు, నిరుద్యోగ యువత సమస్యలు, ప్రజా సంక్షేమ అంశాలపై నిరంతరం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తున్నారని పేర్కొంటున్నారు.

**ఎమ్మెల్సీ ఎందుకు?**

శాసనమండలి అనేది కేవలం రాజకీయ నాయకులకు మాత్రమే కాదు. ప్రజా ఉద్యమాలు, విద్య, సామాజిక సేవ, మేధో రంగాల్లో విశేష సేవలందించిన వ్యక్తులకు అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో రాజ్యాంగం కల్పించిన వేదిక.

ఈ నేపథ్యంలో ఉద్యమ వర్గాల అభిప్రాయం ప్రకారం, డాక్టర్ పిడమర్తి రవికి ఎమ్మెల్సీ అవకాశం కల్పిస్తే అది ఒక వ్యక్తికి పదవి ఇవ్వడం మాత్రమే కాదు. తెలంగాణ ఉద్యమంలో సేవలందించిన విద్యార్థి ఉద్యమ నాయకత్వానికి, సమన్వయకర్తలకు, సామాజిక ఉద్యమాలకు ప్రభుత్వం ఇచ్చే గౌరవంగా నిలుస్తుందని వారు భావిస్తున్నారు.

**గుర్తింపు వ్యక్తికే కాదు... ఉద్యమానికీ**

తెలంగాణ ఉద్యమ చరిత్రలో రాజకీయ నాయకత్వం ఎంత ముఖ్యమో, ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లిన ఉద్యమకారుల పాత్ర కూడా అంతే ముఖ్యమైనది. అలాంటి ఉద్యమకారులకు సముచిత గుర్తింపు దక్కినప్పుడే ఉద్యమ చరిత్ర సంపూర్ణమవుతుందని పలువురు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ఉద్యమంలో ప్రత్యక్షంగా పనిచేసిన వారందరికీ సమాన గౌరవం ఇవ్వడం, వారి సేవలను గుర్తించడం, ప్రజా జీవితంలో వారికి తగిన అవకాశాలు కల్పించడం తెలంగాణ ఉద్యమ స్ఫూర్తికి నిజమైన నివాళిగా నిలుస్తుందని వారు పేర్కొంటున్నారు.

**రాజకీయానికి అతీతంగా ఒక ప్రశ్న...**

ప్రస్తుతం ఎమ్మెల్సీ నియామకాలపై చర్చ జరుగుతున్న వేళ ఒక ప్రశ్న ఉద్యమ వర్గాల్లో వినిపిస్తోంది.

**ఉద్యమానికి శ్రమించిన వారిని గుర్తించాల్సిన సమయం ఇదే కాదా?**

ఉద్యమంలో పనిచేసిన అనుభవం, విద్యార్థి నాయకత్వం, సామాజిక సమన్వయం, ప్రజా సేవ వంటి అంశాలను కూడా ఎమ్మెల్సీ ఎంపికలో పరిగణనలోకి తీసుకోవాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.ఈ నేపథ్యంలో ఉద్యమంలో కలిసి పనిచేసిన పలువురు నాయకులు, మద్దతుదారుల అభిప్రాయం ప్రకారం, డాక్టర్ పిడమర్తి రవి పేరును ఎమ్మెల్సీ నియామకాల సందర్భంగా పరిశీలించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. వారి వాదన ప్రకారం, ఇది కేవలం ఒక వ్యక్తికి పదవి ఇవ్వాలనే డిమాండ్ మాత్రమే కాదు; తెలంగాణ ఉద్యమంలో సేవలందించిన ఉద్యమకారులకు గౌరవం ఇవ్వాలనే ఆకాంక్షకు ప్రతీకగా చూడాలని వారు చెబుతున్నారు.తెలంగాణ ఉద్యమం ఒక చరిత్ర... ఆ చరిత్రలో ప్రతి పాత్రకు తగిన గౌరవం దక్కినప్పుడే ఆ చరిత్ర సంపూర్ణమవుతుంది.



అజయ్ కుమార్ బరిగెల 9550698943

## ఎంజీఎంలో ఖాళీలు.. కేంద్రం చేతులు దులుపుకుందా?

- పార్లమెంట్‌లో వరంగల్ ఎంపీ కడియం కావ్య నిలదీత
- "ఆరోగ్యం రాష్ట్ర అంశం" అంటూ కేంద్రం సమాధానం..
- ఉత్తర తెలంగాణ వైద్య వ్యవస్థపై ఆందోళన



**న్యూఢిల్లీ, ఆగస్టు 7 (పవర్):** ఉత్తర తెలంగాణకు వైద్య సేవల ప్రధాన ఆధారంగా నిలిచిన వరంగల్ మహాత్మా గాంధీ మెమోరియల్ (ఎంజీఎం) ఆసుపత్రిలో వైద్యులు, స్పెషలిస్టులు, నర్సింగ్ అధికారులు, పారామెడికల్ సిబ్బంది కొరతపై పార్లమెంట్‌లో కీలక చర్చ చోటుచేసుకుంది. వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య లోక్‌సభలో ఈ అంశాన్ని లేవనెత్తుతూ, ప్రభుత్వ వైద్య కళాశాలలు, కేంద్ర సహకారంతో నడిచే వైద్య సంస్థల్లో ఖాళీలపై కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు.మంజూరైన పోస్టులు, ప్రస్తుతం పనిచేస్తున్న సిబ్బంది, ఖాళీల సంఖ్య, గత మూడు సంవత్సరాల్లో చేపట్టిన నియామకాల పూర్తి వివరాలను వెల్లడించాలని డిమాండ్ చేశారు.దీనికి కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి ప్రతాప్‌రావు జాధవ్ సమాధానమిస్తూ, ప్రభుత్వ ఆసుపత్రుల నిర్వహణ రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని అంశమని స్పష్టం చేశారు. జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలకు అవసరమైన సహకారం అందిస్తున్నామని, ఖాళీల సమాచారం "హెల్త్ డైనమిక్స్ ఆఫ్ ఇండియా" నివేదికలో అందుబాటులో ఉందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్యుల కొరత నివారణకు ప్రోత్సాహకాలు, ప్రత్యేక అలవెన్సులు, కాంట్రాక్టు నియామకాలు వంటి చర్యలు అమల్లో ఉన్నాయని వివరించారు.అయితే కేంద్ర సమాధానంపై ఎంపీ కడియం కావ్య తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "ఆరోగ్యం రాష్ట్ర అంశమని చెప్పి కేంద్రం బాధ్యత నుంచి తప్పించుకోలేరు. ఉత్తర తెలంగాణ ప్రజలకు సేవలందిస్తున్న ఎంజీఎం ఆసుపత్రిలో ఖాళీల ప్రభావం నేరుగా రోగులపై పడుతోంది" అని ఆమె పేర్కొన్నారు.ఎంజీఎం వంటి కీలక వైద్య సంస్థల్లో వైద్య సిబ్బంది కొరతను అత్యవసరంగా భర్తీ చేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని, తెలంగాణకు అదనపు మద్దతు అందించాలని డిమాండ్ చేశారు. ప్రజల ప్రాణాలతో ముడిపడిన ఆరోగ్య రంగంలో కేంద్రం, రాష్ట్రం పరస్పర బాధ్యతతో ముందుకు రావాలని ఆమె స్పష్టం చేశారు.

## తెలంగాణలో అధికారమే లక్ష్యం.. బీజేపీకి జాతీయ నాయకత్వం దిశానిర్దేశం

- ఢిల్లీలో తెలంగాణ నేతలతో బీజేపీ అగ్రనాయకత్వం సమీక్ష..
- ప్రజా సమస్యలపై పోరాటం ఉధృతం చేయాలని సూచన



**న్యూఢిల్లీ, ఆగస్టు 7 (పవర్):** తెలంగాణలో భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా జాతీయ నాయకత్వం స్పష్టమైన కార్యాచరణ రూపొందించినట్లు బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తెలిపారు. ఢిల్లీలో తెలంగాణకు చెందిన పార్టీ నేతలతో బీజేపీ అగ్రనాయకత్వం నిర్వహించిన కీలక సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణలో పార్టీ బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించారని ఈటల పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్ ఎన్నికల అనంతరం తెలంగాణ రాజకీయాలపై అధిష్ఠానం ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించిందని చెప్పారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నభి తెలంగాణలో పార్టీ విస్తరణకు అవసరమైన మార్గదర్శకాలు ఇచ్చారని వెల్లడించారు.తెలంగాణలో నెలకొన్న రాజకీయ పరిస్థితులను ఎప్పటికప్పుడు విశ్లేషిస్తూ పార్టీ రాష్ట్ర నాయకత్వానికి అవసరమైన సూచనలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యలపై ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు మరింత దూకుడుగా పోరాటం చేయాలని అధిష్ఠానం ఆదేశించిందన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల హామీలను పూర్తిగా అమలు చేయడంలో విఫలమైందని, గతంలో అమలైన కొన్ని సంక్షేమ పథకాలు కూడా నిలిచిపోయాయని ఈటల ఆరోపించారు. దీంతో ప్రజల్లో ప్రభుత్వంపై అసంతృప్తి పెరిగిందని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేయకూడదనే అభిప్రాయం వ్యక్తమవుతోందని అన్నారు.అదే సమయంలో బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతి, అహంకార వైఖరి, ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను కూడా ప్రజలు మరచిపోలేదని వ్యాఖ్యానించారు. ఈ రెండు పార్టీలకు ప్రత్యామ్నాయంగా బీజేపీని ప్రజలు చూస్తున్నారని ఆయన పేర్కొన్నారు.రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోతున్న నేపథ్యంలో తెలంగాణను ఆర్థికంగా గాడిలో పెట్టాలంటే బీజేపీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని ఈటల అభిప్రాయపడ్డారు. దోపిడీ, అవినీతి, ప్రజా వ్యతిరేక విధానాలను అడ్డుకునేందుకు బీజేపీ బలపడాలని ప్రజల్లో చర్చ జరుగుతోందన్నారు.ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతుల సమస్యలు, అసైన్డ్ భూముల అంశం, హైడ్రా చర్యల పేరుతో పేదల ఇళ్ల కూల్చివేతలు వంటి ప్రజా సమస్యలపై బీజేపీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.రాబోయే రోజుల్లో పార్టీ నాయకులంతా ఐక్యంగా పనిచేస్తూ ప్రజల్లోకి వెళ్లాలని, ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేపట్టి తెలంగాణలో భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తీసుకురావడమే ప్రధాన లక్ష్యమని ఢిల్లీలో జరిగిన సమీక్ష సమావేశంలో పార్టీ అగ్రనాయకత్వం దిశానిర్దేశం చేసినట్లు ఈటల రాజేందర్ వెల్లడించారు.

## ఆత్మకూరు మీసేవ కేంద్రాల్లో అడ్డగోలు దోపిడీ

- రూ. 80 బిల్లుకు రూ. 100 వసూలు..
-అక్రమాలు కొనసాగితే కఠినచర్యలు తప్పవు!

**ఆత్మకూరు / పవర్ దినపత్రిక:** ఆత్మకూరు మండలంలో సామాన్య ప్రజలకు ప్రభుత్వ సేవలను వేగంగా అందించడానికి ఏర్పాటు చేసిన 'మీసేవ' కేంద్రాలు కొన్ని చోట్ల అక్రమ సంపాదనకు అడ్డాలుగా మారుతున్నాయి. "ఖర్చులు పెరిగాయి, పేపర్ ధరలు ఎక్కువయ్యాయి" అనే రకరకాల సాకులు చెబుతూ అమాయక ప్రజల నుండి నిర్దేశిత రుసుము కంటే ఎక్కువ మొత్తాన్ని గుంజుతున్నారు.గణక యంత్రం (కంప్యూటర్) ద్వారా వచ్చిన అధికారిక రశీదులో రూ. 80 మాత్రమే ముద్రించి ఉంటే, వినియోగదారుల నుండి ఏకంగా రూ. 100 వసూలు చేస్తూ ప్రతీ అప్లికేషన్‌పై రూ. 20 నుండి రూ. 50 వరకు అదనపు దందాకు తెరలేపారు. ఆత్మకూరు మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల్లోని మీసేవ కేంద్రాల్లో ఈ దోపిడీ శృతిమించిపోతోందని బాధితులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**రుసుముల పట్టిక ఏది?**

ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతీ మీసేవ కేంద్రం వద్ద ఏ రకమైన సేవకు ఎంత రుసుము వసూలు చేస్తారో తెలిపే "ధరల పట్టిక" ను ప్రజలకు స్పష్టంగా కనిపించేలా ఏర్పాటు చేయాలి. కానీ ఆత్మకూరులోని ఏ ఒక్క కేంద్రంలోనూ ఈ పట్టికలు కనిపించడం లేదు. ఇదే అదనపు వసూళ్లకు ఆస్కారంగా మారిందని, అడిగితే అసంబంధిత కారణాలు చెబుతూ ప్రజలను భయపెడుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి.




**నిఘా నేత్రం పక్కా వ్యూహం.. ఆధారాలతో సహా పట్టుకుంటాం!**

పేద ప్రజల కష్టార్జితాన్ని పిండుకుంటున్న ఇలాంటి అక్రమ కేంద్రాల దోపిడీపై ఉన్నతాధికారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అక్రమ దందాపై పక్కా సమాచారంతో రంగంలోకి దిగిన నిఘా విభాగానికి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న కేంద్రాల చిట్టా లభ్యమైనట్లు తెలుస్తోంది. రహస్య తనిఖీల ద్వారా ఆధారాలు సేకరించేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. ఈ అక్రమ వసూళ్లు ఇలాగే కొనసాగితే సహించేది లేదని, ప్రతి సాక్ష్యాన్ని దృశ్య, శ్రవణ (వీడియో, ఆడియో) ఆధారాలతో సహా సేకరించి పట్టుకుంటామని హెచ్చరిస్తున్నారు. ఏ సమయంలో ఏ అధికారి వచ్చి తనిఖీ చేస్తారో తెలియని పరిస్థితి నెలకొంది. తనిఖీల్లో అక్రమాలు తేలితే సదరు మీసేవ కేంద్రాలను తక్షణమే ముద్రించి (సీజ్ చేసి), అనుమతులను శాశ్వతంగా రద్దు చేయడమే కాకుండా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని అధికారులు స్పష్టం చేస్తున్నారు. రిపోర్టర్ ఇర్సడ్ల వంశీకృష్ణ



# రెడ్ కార్పెట్‌పై గ్లామర్ షో..

## చూపు తిప్పకోలేని రకుల్ స్టైలిష్ లుక్!

గ్లామర్ కి సరికొత్త నిర్వచనం చూపిస్తూ.. అందరి దృష్టిని తన వైపు లాక్కునే రకుల్ ప్రీత్ సింగ్.. మరొకసారి గ్లామర్ క్వీన్ గా నిరూపించుకుంది. టాలీవుడ్, బాలీవుడ్ ఇండస్ట్రీలలో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును సొంతం చేసుకున్న ఈ చిన్నది.. తాజాగా హెచ్ టి మోస్ట్ స్టైలిష్ అవార్డ్స్ 2026 వేడుకలో తన అద్భుతమైన ఫ్యాషన్ లుక్ తో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ ఈవెంట్లో ఆమె గ్లామరస్ లుక్ , స్టైలిష్ అప్పియరెన్స్ చాలా హైలెట్ గా నిలిచాయి. జారా ఉమ్రిగర్ డిజైన్ చేసిన ప్రత్యేకమైన చిరుత పులి ప్రింట్ గౌన్ ను ఈమె ధరించింది. టాప్ టు బాటమ్ చిరుత పులి ప్రింట్ తో డిజైన్ చేసిన ఈ డ్రెస్ పై అత్యంత క్లిష్టమైన పూసలతో ఎంబ్రాయిడరీ చేశారు. డీప్ వీ నెక్ కలిగిన ఈ డ్రెస్ కి బ్లాక్ కలర్ బెల్ట్ తో మ్యాచ్ చేశారు. పైగా వన్ సైడ్ డీప్ కట్ తో డిజైన్ చేసిన ఈ డ్రెస్ ఈమె అందాన్ని రెట్టింపు చేసింది. మొత్తానికైతే ఈ మోడ్రన్ అవుట్ ఫిట్ లో రెడ్ కార్పెట్ పై సందడి చేసిన రకుల్ గ్లామర్ లుక్కుకి ఆడియన్స్ ఫిదా అవుతున్నారు. కాగా రకుల్‌ప్రీత్ సింగ్ క్వీన్ ఆఫ్ స్టైల్ అవార్డును సొంతం చేసుకుంది. ఈ సందర్భంగా ఆమె అవార్డు తీసుకున్న ఫోటోలను తన ఇంస్టాగ్రామ్ వేదికగా పంచుకుంటూ.." క్వీన్ ఆఫ్ స్టైల్ అవార్డును అందుకోవడం చాలా సంతోషంగా ఉంది అంటూ పోస్ట్ చేసింది..

# టూత్ బ్రష్ కోసం కుమారుడిపై కేసు

**ఆసక్తిగా పల్లబురుసు ట్రైలర్**

ఇండస్ట్రీలో ఎప్పుడూ భారీ బడ్జెట్ యాక్షన్ సినిమాలే కాదు, అప్పుడప్పుడు మట్టి వాసనను గుర్తుచేసే స్వచ్ఛమైన పల్లెటూరి కథలు కూడా హైలెట్ అవుతుంటాయి. సరిగ్గా ఇలాంటి ఒక క్యూట్ అండ్ ఎమోషనల్ కాన్సెప్ట్‌తో రాబోతున్న కొత్త సినిమానే 'పల్లబురుసు'. లేటెస్ట్‌గా ఈ సినిమా ట్రైలర్‌ను కింగ్ నాగార్జున అఫీషియల్‌గా రిలీజ్ చేసి చిత్ర యూనిట్‌కు బెస్ట్ విషెస్ చెప్పారు. అన్నపూర్ణ స్టూడియోస్, ఎపిక్ స్టూడియోస్ లాంటి పెద్ద బ్యానర్స్ సంయుక్తంగా ఈ మూవీని నిర్మిస్తుండటంతో ఇండస్ట్రీలో కూడా దీనిపై మంచి బజ్ క్రియేట్ అయింది. ఉదయ్ చౌహాన్ డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమా ట్రైలర్ ఆకట్టుకునేలా ఉంది. ఇక ట్రైలర్ లో చూపించిన కథను గమనిస్తే.. ఇదొక సింపుల్ పాయింట్ చుట్టూ తిరిగే పెద్ద ఎమోషనల్ డ్రామా అని అర్థమవుతుంది. పల్లెటూరిలో ఉండే ఒక వృద్ధుడికి పంటి నొప్పులు లాంటి హెల్త్ ప్రాబ్లమ్స్ వస్తాయి. దీంతో డాక్టర్ అతన్ని పల్లబురుసు, అంటే టూత్ బ్రష్ వాడమని సలహా ఇస్తాడు. తన కోసం ఒక బ్రష్ కొనుక్కురారా అని ఆ తండ్రి కొడుకుని అడుగుతాడు. కానీ ఆ కొడుకు పట్టించుకోకపోవడంతో మనస్తాపానికి గురైన ఆ తండ్రి, ఒక చిన్న బ్రష్ కోసం ఏకంగా కొడుకు మీదే కోర్టులో కేసు పెడతాడు. వినడానికి ఫన్నీగా ఉన్నా, దీని వెనుక ఒక స్ట్రాంగ్ ఎమోషన్ ఉందని ట్రైలర్ లో హింట్ ఇచ్చారు. బలగం సినిమాతో తమ అద్భుతమైన నటనతో ఆడియన్స్‌ను కంటతడి పెట్టించిన సుధాకర్ రెడ్డి, మురళీధర్ గౌడ్ ఈ సినిమాలో లీడ్ రోల్స్ ప్లే చేస్తున్నారు. సుధాకర్ రెడ్డి పల్లెటూరి తండ్రి పాత్రలో జీవించేశాడు. ఆయన లుక్, డైలాగ్ డెలివరీ, ఎమోషన్స్ అన్నీ చాలా న్యాచురల్ గా, మన పక్కింటి పెద్దాయనను చూస్తున్న ఫీలింగ్ కలుగుతుంది.

# ది ప్యారడైజ్ టీజర్ అదుర్స్!

**జడల్‌గా నాని జాతర మొదలైంది..**




నాచురల్ స్టార్ నాని, మాస్ డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవేటెడ్ యాక్షన్ థ్రిల్లర్ 'ది ప్యారడైజ్'. 'దసరా' వంటి కల్ట్ బ్లాక్‌బస్టర్ తర్వాత వీరిద్దరి కలయికలో వస్తున్న ఈ క్రేజీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ నుంచి తాజాగా అదిరిపోయే టీజర్ విడుదలైంది. ఇందులో నాని 'జడల్' అనే ఊర మాస్ పాత్రలో నెవర్ బిఫోర్ లుక్‌తో విశ్వరూపం చూపించారు. ప్రచార చిత్రం చూస్తుంటే బాక్సాఫీస్ వద్ద పెద్ద జాతరే జరగబోతోందని అర్థమవుతోంది... విడుదలైన టీజర్ మామూలుగా లేదు. 1980ల కాలం నాటి బ్యాక్‌డ్రాప్‌లో, సమాజంలో అణచివేతకు గురైన వర్గం తమ ఉనికి కోసం చేసే పోరాటానికి నాయకుడిగా నాని కనిపిస్తున్నారు. "ఈ దేశం ఎవరిది? ఈ జాగా ఎవరిది?" అంటూ కత్తులు పట్టుకుని నాని అరిచే అరుపులు మాస్ ఆడియన్స్‌కు ఫుల్ మీల్స్ అని చెప్పాలి. ఇక కండలు తిరిగిన దేహంతో, జడల జుట్టుతో నాని ఇంటెన్స్ అవతార్ ప్రేక్షకులకు గూస్‌బంప్స్ తెప్పిస్తోంది. టీజర్‌కి బిగ్గెస్ట్ హైలైట్ మాత్రం ఆ చివర్లో నాని చెప్పిన పవర్ ఫుల్ డైలాగ్. "ఇరుగు దృష్టి, పొరుగు దృష్టి.. నల్లి గుట్లోన్ దృష్టి, బెదురు గుట్లోన్ దృష్టి..చెడు చూపులన్నీ పోవాలి అన్నీ దూరం కావాలి... థూ థూ థూ!అంటూ నాని చెప్పిన తీరు థియేటర్స్ లో పూనకాలు పుట్టించేలా వుంది. ఇక ఆ కలెక్షన్ కింగ్ మోహన్ బాబు గారి స్టైల్, డైలాగ్ చెప్తే ఎలాంటి బేస్ ఉంటుందో, సేమ్ అదే వైబ్‌తో నాని థియేటర్లలో దద్దరిల్లేలా చేశారు.

# నీ కష్టానికి ఫలితం దక్కింది

- వరుణ్ తేజ్‌కు చిరంజీవి ప్రశంసలు
- నేడు విడుదలైన వరుణ్ తేజ్ 'కొరియన్ కనకరాజు'
- సినిమాకు అన్నిచోట్లా మంచి స్పందన
- సోషల్ మీడియాలో చిత్ర యూనిట్‌ను అభినందించిన చిరు
- సినిమా పెద్ద బ్లాక్‌బస్టర్ కావాలని ఆకాంక్ష



మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా నటించిన 'కొరియన్ కనకరాజు' చిత్రం శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చింది. హారర్‌కామెడీ జానర్‌లో తెరకెక్కిన ఈ సినిమాకు పాజిటివ్ టాక్ వస్తున్న నేపథ్యంలో, మెగాస్టార్ చిరంజీవి చిత్ర యూనిట్‌ను అభినందిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. ఈ సినిమా గురించి ఎక్కడ చూసినా 'నవ్వులే నవ్వులు' అనే మాట వినిపిస్తోందని చిరంజీవి హర్షం వ్యక్తం చేశారు. "డియర్ వరుణ్ తేజ్.. నువ్వు ఈ విజయానికి పూర్తిగా అర్హుడివి. నీ శ్రమకు, నిజాయతీకి సరైన ప్రతిఫలం దక్కింది" అని అభినందించారు. దర్శకుడు మేర్లపాక గాంధీ, కమెడియన్ సత్య, హీరోయిన్ రితికా నాయక్, నిర్మాతలకు కూడా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. మేర్లపాక గాంధీ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో వరుణ్ తేజ్ అనంతపురం యువకుడిగా, విలక్షణమైన బాడీ లాంగ్వేజ్ ,రాయలసీమ యాసలో మాట్లాడి అలరించారు. అనంతపురం జిల్లా పెనుగొండ నేపథ్యంలో సాగే ఈ కథలో, కియా కంపెనీలో పనిచేసే అమ్మాయిని ప్రేమించడం, ఆపై కొరియన్ సంస్కృతికి సంబంధించిన పరిణామాలు నవ్వులు పూయిస్తాయి. తాను త్వరలోనే ఈ చిత్రాన్ని చూస్తానని, ఇది మరింత పెద్ద బ్లాక్‌బస్టర్‌గా నిలవాలని ఆకాంక్షిస్తున్నట్లు చిరంజీవి తన పోస్టులో పేర్కొన్నారు. ప్రస్తుతం మెగాస్టార్ చేసిన ఈ ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

# ప్రీతి జింటా రీ ఎంట్రీ

- తొలి షాట్‌లో కాళ్లు వణికాయన్న సీనియర్ నటి

వెండి తెరకు సుదీర్ఘ విరామం తర్వాత రీఎంట్రీ ఇస్తున్న బాలీవుడ్ నటి ప్రీతి జింటా అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. దాదాపు ఎనిమిదేళ్ల విరామం తర్వాత అమ్మడు మళ్లీ కెమెరా ముందుకు రావడంతో అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఎంతటి అనుభవజ్ఞురాలైన సీనియర్ నటి అయినప్పటికీ రీఎంట్రీ ఇస్తున్న సమయంలో కెమెరాను ఎదుర్కొనేటప్పుడు మాత్రం కొత్త నటిలాగే కాళ్లు ఒణికాయని స్వయంగా ఓ సందర్భంలో పంచుకున్నారు. సుదీర్ఘ కాలం పాటు చిత్ర పరిశ్రమకు దూరంగా ఉండి అకస్మాత్తుగా మళ్లీ లైట్స్, కెమెరా, యాక్షన్ హడావుడిలోకి అడుగుపెట్టడం అంత సులభం కాదని అనుభవపూర్వకంగా తెలిపారు. దశాబ్దాల పాటు వందలాది సీన్లలో నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్నప్పటికీ ఆ గ్యాప్ వల్ల కలిగిన ఆందోళన మాత్రం మామూలుగా లేదని ఆమె పేర్కొన్నారు. మొదటి రోజు షూటింగ్ సెట్‌లో అడుగు పెట్టినప్పుడు కలిగిన ఆ అనుభూతిని గుర్తుచేసుకుని ఆశ్చర్యపోయారు. ఒక కొత్త నటికి ఉండే భయం, టెన్షన్ తనకు కూడా మొదటి రోజు షూటింగ్‌లో అనుభవానికి వచ్చిందని నవ్వుతూ పంచుకున్నారు. కాలం మారుతున్న కొద్దీ చిత్రీకరణ విధానాలు, సాంకేతికత పూర్తిగా మారిపోవడంతో ఈ మార్పులకు అలవాటు పడేందుకు కొద్దిగా సమయం పట్టిందని తెలిపారు.





# ఐవరీ శారీలో రాయల్ లుక్

**దేవకన్యలా మెరిసిన శోభిత ధూళిపాళ**

తెలుగు భామ, వర్సటైల్ యాక్ట్రెస్ శోభితా ధూళిపాళ మరోసారి వార్తల్లో నిలిచారు. ఈసారి ఆమె నటనతో కాకుండా, తన అదిరిపోయే ఫ్యాషన్ సెన్స్‌తో అందరి దృష్టిని ఆకర్షించారు. ఇండియా కూతుర్ ఫ్యాషన్ వీక్ 2026లో డిజైనర్ రాహుల్ మిశ్రా కోసం 'దేవి' అవతారంలో మెరిసిన ఆమె, తాజాగా ఆ ఈవెంట్‌కు సంబంధించిన సరికొత్త ఫోటోలను సోషల్ మీడియాలో పంచుకున్నారు. ఈ పిక్స్ చూసి నెటిజన్లు ఫిదా అవుతున్నారు.. ఐవరీ శారీలో రాయల్ లుక్: శోభితా ధూళిపాళ షేర్ చేసిన ఫోటోల్లో ఐవరీ కలర్ లేస్ శారీ, దానికి మ్యాచింగ్ నెట్ పల్లూ ధరించి కనిపించారు. ఇక దీనికి కాంబినేషన్‌గా మెడలో ఎమరాల్డ్ (పచ్చల) చోకర్, మ్యాచింగ్ ఇయర్ రింగ్స్ ,సాఫ్ట్ కర్లీ హెయిర్ స్టైల్‌తో వేదికపై దేవకన్యలా మెరిసిపోయారు. ఈ రాయల్ అండ్ క్లాసీ లుక్ ఆమెకు మరింత గ్లామర్‌ను తెచ్చిపెట్టింది. కలర్‌ఫుల్ అండ్ డ్రీమీ ఫోటోషూట్: కొత్తగా షేర్ చేసిన పిక్స్‌లో శోభిత ఎంతో ఆనందంగా తిరుగుతూ పోజులిచ్చారు. ఆమె సారీ దుపట్టా గాలిలో తేలుతున్నట్లు ఉన్న ఫోటోలు డ్రీమీ అనుభూతిని ఇస్తున్నాయి. ఇక మినిమల్ మేకప్ తో ఇంట్రికేట్ లేస్ వర్క్, జ్యువెలరీకి ప్రాధాన్యత ఇస్తూ ఆమె చేసిన ఈ ఫ్యాషన్ వాక్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. ఫ్యాషన్ వీక్‌లోనే శోభితా బెస్ట్ లుక్ ఇదంటూ నెటిజన్లు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.